గణేశ్‌రెడ్డికి 'రూఫ్‌టాప్ సోలార్' అవార్డు

అవార్డు అందుకుంటున్న గణేశ్‌రెడ్డి

నర్సంపేట రూరల్, ఆగస్టు 28: ఎంతో ప్రతిష్టాత్మకమైన రూఫ్‌టాప్ సోలార్ కంపెనీ ఆఫ్ ది ఇయర్-2024 అవార్డును నల్లబెల్లి మండలానికి చెందిన పెద్ది గణేశ్ రెడ్డి అందుకున్నారు. వరంగల్‌లో 2013లో ఆయన ఈ సంస్థను స్థాపించాడు. 11 ఏళ్ల నుంచి అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం మూడు బ్రాంచ్‌లు, 29 మంది ఉద్యోగులతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ కోటి కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకంలో ఈ కంపెనీ తెలంగాణలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు గణేశ్‌రెడ్డిని రూఫ్‌టాప్ సోలార్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ అవార్డు వరించింది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సాగర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సోమయ్య

మట్టెవాడ, ఆగస్టు 28: ప్రజా ఉద్యమాలతోనే దేశంలో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని సీపీఎం రాష్ట్ర నాయకుడు సోమయ్య అన్నారు. వరంగల్ రామన్నపేట రఘునాథ్‌కాలనీలోని సీపీఎం కార్యాలయంలో జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు బుధవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం ఆధారంగా దేశంలోని నిర్దిష్ట పరిస్థితులను అంచనా వేసి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలు చూపిన పార్టీ సీపీఎం అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సింగార బాబు, జిల్లా కార్యదర్శి రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, సాగర్, ఎండీ బషీర్, ఏరియా కమిటీ సభ్యులు కందుకూరు రమేశ్, దామర శ్రీనివాస్, బోయపల్లి బాలయ్య, పులుమాటి శివ, సింగారపు సుమన్, జన్ను యాకయ్య, విజయ, షమీం, చెవుల శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, వినోద్, క్రాంతి, శ్రీలత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల హర్షాతిరేకాలు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరుపై మిన్నంటిన సంబురాలు
- వాడవాడలా స్వీట్ల పంపిణీ
- మండిబజార్‌లో మోదీ ఫ్లెక్సీ దహనం

మండిబజార్‌లో స్వీట్లు పంచుతున్న మసూద్

గిర్మాజీపేట, ఆగస్టు 28: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మసూద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వరంగల్ మండిబజార్‌లోని జెండాల వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఢిల్లీ లిక్కర్ కేసులో కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం మోదీ అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఫ్లెక్సీని కాల్చి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో అంకుస్, నెల్సన్, అప్రోచ్, ఇంతియాజ్, అబ్బు, రాజ్‌కుమార్, మాజ్, లక్ష్మీపుష్ప పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

చెన్నారావుపేట/రాయపర్తి: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ చెన్నారావుపేట మండలంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. చెన్నారావుపేటలో పార్టీ నాయకుడు బోడ బద్దూనాయక్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచారు. బీఆర్ఎస్‌ను, పార్టీ అధినేత కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై ఎమ్మెల్సీ కవితపై అక్రమంగా కేసులు బనాయించి ఐదు నెలలు జైలులో పెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో కీమా, దంజ్యా, స్వామి, రవినాయక్, శంకర్, లచ్చిరాం, బాలు, మోహన్, దేవా పాల్గొన్నారు. అలాగే, రాయపర్తిలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి సారథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల సురేందర్ రావు, రంగు కుమార్, గారె నర్సయ్య, అయిత రాంచందర్, చెవ్వు కాశీనాథం, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, చిన్నాల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, అయిత కుమార్, చందు రామ్‌యాదవ్, సతీశ్‌కుమార్, ఉబ్బని సింహాద్రి, అయిత రాజు, పీరని వెంకన్న, రాకేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: సంబురాల్లో పాల్గొన్న కార్యకర్తలు

రాయపర్తిలో పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

కరీమాబాద్, ఆగస్టు 28: ఫోర్టురోడ్డులోని శివశక్తి వినాయక మందిరంలో గణపతి శివలింగ నందీశ్వర సహిత పార్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజుల పాటు ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం వేద పండితులు అంగరంగ వైభవంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం ఫోర్టురోడ్డులోని హనుమాన్ విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చంద్రకళకు బెస్ట్ ఫర్ఫార్మర్ అవార్డు

ఖానాపురం, ఆగస్టు 28: బుధరావుపేటకు చెందిన జినుక చంద్రకళ ఇంఫాక్ట్ బెస్ట్ ఫర్ఫార్మర్ అవార్డు అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఇంఫాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్, మోటివేటర్ గంప నాగేశ్వర్‌రావు చేతులమీదుగా అవార్డు పొందారు. 'ఇంటికో స్వీకర్, ఊరికో ట్రైనర్' నినాదంతో 45 రోజులపాటు ఆన్‌లైన్‌లో జూమ్ మీటింగ్ ద్వారా క్లాసులు నిర్వహించారు. 50 మంది సభ్యులు గల బ్యాచ్‌లో బెస్ట్ మోటివేటివ్ స్వీకర్‌గా ప్రతిభ కనబరిచినందున చంద్రకళకు అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

మెపా మండలాధ్యక్షుడిగా రవికుమార్

ఖానాపురం, ఆగస్టు 28: ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(మెపా) మండల అధ్యక్షుడిగా అశోక్‌నగర్‌కు చెందిన యాట రవికుమార్‌ను నియమించినట్లు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో మెపా జిల్లా అధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. రామకృష్ణ, చిరంజీవి, రాజు, కృష్ణ, పిట్టల కుమార్, తిరుపతి, నూతన్ పాల్గొన్నారు.

ప్రేమపెళ్లికి నిరాకరించారని.. యువకుడి ఆత్మహత్య

నెక్కొండ, ఆగస్టు 28: తన ప్రేమపెళ్లికి తల్లిదండ్రులు నిరాకరించారని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలకేంద్రంలో జరిగింది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. నెక్కొండకు చెందిన చింతల తిరుపతి, యశోద దంపతుల కుమారుడు జయంతికుమార్(27) ఐటీఐ పూర్తి చేసి హైదరాబాద్‌లో అప్రెంటీస్ చేస్తున్నాడు. ఈ క్రమంలో అతడు ఓ యువతిని ప్రేమించాడు. ఆమెనే పెండ్లి చేసుకుంటానని తల్లిదండ్రులకు చెప్పాడు. అయితే, ఉద్యోగం వచ్చిన తర్వాతే పెండ్లి చేసుకోవాలని తల్లిదండ్రులు తేల్చిచెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు మంగళవారం ఇంట్లో క్రిమిసంహారక మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ

కరీమాబాద్, ఆగస్టు 28: లారీ ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నాయుడు పెట్రోల్ పంపు నుంచి వరంగల్ వైపు వస్తున్న లారీ రంగశాయిపేట తెలంగాణ కాలనీ వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా రోడ్డు పక్కనున్న ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. అయితే, ఆ ఇంటిని గోదాం కోసం అద్దెకు ఇవ్వడంతో అందులో ఎవరూ లేరు. దీంతో అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి

మరో ఇద్దరికి తీవ్రగాయాలు

బిల్యానాయక్(ఫైల్)

రాయపర్తి(వర్ధన్నపేట), ఆగస్టు 28: రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడిన ఘటన వర్ధన్నపేట మండలంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. వర్ధన్నపేట మండలం రామోజీ కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన భూక్యా బిల్యానాయక్(58) వ్యవసాయ పనులు చేసుకునేందుకు బైక్‌పై వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇల్లందలో వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి బైక్‌ను ఢీకొట్టడంతో బిల్యానాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే, కట్రాలలో జాతీయ రహదారిపై ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నాకుయింటు అయిన భూపెల్లి ఎల్లయ్య తండ్రి: వెంకటన్న అలియాస్ నర్సయ్య, వయస్సు 70 సం.లు, వృత్తి రిటైర్డ్ ఎంప్లాయ్, నివాసం : ఇ.నెం. 24- 42/1, మందమర్రి, మంచిర్యాల్ జిల్లా గారు నాగపూరి లక్ష్మన్ తండ్రి: లేట్ సుధాకర్, వయస్సు: 32 సం.లు వృత్తి: వ్యాపారం, నివాసం. ఇ.నెం.: 11-23-2204/A, ఎల్.బి నగర్, వరంగల్ జిల్లా, గారితో ఈ క్రింద పేర్కొనబడిన షెడ్యూల్ దాఖాలా ఆస్తి కొనుగోలు నిమిత్తము విక్రయ ఒప్పంద పత్రము చేసుకొని కొంత మొత్తం బయానాగా ఇచ్చియున్నాడు. కావున క్రింద పేర్కొనబడిన ఆస్తిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నయెడల నేటి నుండి ఏడు (7) రోజులలో నాకు గాని, నా కుయింటుకు గాని లిఖితపూర్వకంగా ఆధారంతో సంప్రదించగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు రానిచో నా కుయింటు మిగిలిన డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. గడువు తదుపరి వచ్చు అభ్యంతరాలు ఆక్షేపణలు చెల్లనేరవు మరియు అంగీకరించబడదు. నాగపూరి లక్ష్మన్ గారు షెడ్యూలులో చూపబడిన ఆస్తిని విక్రియ దస్తావేజులు డాక్యుమెంట్ నెం. 28258/2003 యస్. ఆర్.ఓ వరంగల్ (R.O) ద్వారా ఖరీదు చేసినారు.

షెడ్యూలు : ఎల్.బి నగర్, వరంగల్ జిల్లా లోని ఇ.నెం. 11-23-2204/A మొత్తం విస్తీరణం: 54 చ.గజాలు గల దానికి హద్దులు తూర్పు : ఇతరుల కాలి స్థలం, పడమర: సీసీ రోడ్, ఉత్తరం : ఇంటి నెం 11-23-2204/B సయూదా - బేగం . దక్షిణం : ఇంటి నెం 11-23-2204 పాషా గారు.

గమనిక : ఈ ప్రకటన నా కుయింటు కోరికమేరకు ఇవ్వనైనది తేది. 27-08-2024

ఇట్లు **మార్గం అమరేందర్** M.Sc, LLM., అడ్వొకేట్-నోటరీ, దేశాయిపేట్ రోడ్, యల్.బి.నగర్ వరంగల్. ఫోన్: 0870-2565304, సెల్: 9493319374

విద్యుత్ పోరాటం పాలకులకు ఒక గుణపాఠం

ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ

విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పిస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

నర్సంపేట, ఆగస్టు 28: విద్యుత్ పోరాటం పాలకులకు ఓ గుణపాఠమని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ అన్నారు. నర్సంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద విద్యుత్ పోరాట అమరవీరులకు బుధవారం నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలపై భారం వేయాలనుకునే ప్రభుత్వాలకు బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటం గుణపాఠం కావాలని హెచ్చరించారు. ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూసే ఏ ప్రభుత్వమైనా మనుగడ సాధించలేదన్నారు. విద్యుత్ పోరాట వీరులు విష్ణువర్ధన్, బాలస్వామి, రామకృష్ణ 24వ వర్ధంతి నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కుక్కల యాకయ్య, గడ్డం స్వరూప, సతీశ్, అచల, అనూష, నిర్మల, పుష్ప, నీలా, దేవమ్మ, జబీన్, రాజు పాల్గొన్నారు.

'కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి'

దీక్షకు సంఘీభావం ప్రకటిస్తున్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు

గీసుగొండ, ఆగస్టు 28: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ డిక్లరేషన్ చేపడుతామని కామారెడ్డి సభలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ మండలకేంద్రంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ సంఘం నాయకుడు చాపర్తి కుమారస్వామి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష బుధవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, బీసీ సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాట్లాడకపోవడం దారుణమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపే బీసీ రిజర్వేషన్‌పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కర్ణకంటి రామ్మూర్తి, చుంచు రాజేందర్, సురేశ్, నరేశ్, దేవేందర్, అంకూస్ పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్‌కు నివాళి


పద్మకు నివాళులర్పిస్తున్న పెద్ది దంపతులు

నర్సంపేటరూరల్, ఆగస్టు 28: నర్సంపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల పద్మ ప్రథమ వర్ధంతిని బుధవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భం గా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గుంటి రజినీకిషన్, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, రాయిడి రవీందర్ రెడ్డి, నా మాల సత్యనారాయణ, గోనె యువరాజు, దార్ల రమాదేవి, శీలం రాంబాబు, నాగిశెట్టి ప ద్మ-ప్రసాద్, రామసహాయం శ్రీదేవి-సుధాకర్ రెడ్డి, గందె రజిత-చంద్రమౌళి, కో ఆప్షన్ స భ్యుడు కొంకీస జ్ఞాన్ సాగర్, రుద్ర ఓంప్రకాశ్, బండి రమేశ్, మండల శ్రీనివాస్, కుమారస్వా మి, స్వామి, నాగిరెడ్డి, సదయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్, డీఎస్‌వో శ్రీనివాస్

గిర్మాజీపేట, ఆగస్టు 28: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని డీఈవో జ్ఞానేశ్వర్ సూచించారు. వారధి ఫౌండేషన్, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా జిల్లాస్థాయి వ్యాస రచన, ఉపన్యాస పోటీలను బుధవారం శంభునిపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ఉప్పరపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు ఏ సాత్విక, డి.అక్షిత ప్రతిభ చూపారు. ఉపన్యాస పోటీల్లో నెక్కొండ టీజీఆర్ఎస్‌కు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీఈవో జ్ఞానేశ్వర్, డీఎస్‌వో డాక్టర్ కట్ల శ్రీనివాస్ ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 36 వేలు, ద్వితీయ బహుమతికి రూ. 30 వేలు, తృతీయ బహుమతికి రూ. 27 వేల నగదు లభిస్తాయని డీఈవో చెప్పారు. కార్యక్రమంలో శంభునిపేట హెచ్ఎం శారదాబాయి, జడ్జీలుగా నాగేశ్వర్‌రావు, అనుపమ, తాటిపాముల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లం, పటిక స్వాధీనం

చెన్నారావుపేట, ఆగస్టు 28: అక్రమంగా రవాణా చేస్తున్న 120 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక, ఏడు లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి బుధవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. నల్లబెల్లం, పట్టికను రవాణా చేస్తున్నారనే సమాచారంతో ఉప్పరపల్లి శివారులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు సారా తరలిస్తున్న సొల్లతండాకు చెందిన భూక్యా భద్రు, నల్ల బెల్లం రవాణా చేస్తున్న అడ్డబాట తండాకు చెందిన బోడ రాజును అదుపులోకి తీసుకున్నారు. 120 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక, ఏడు లీటర్ల సారా, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకొని, వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్సై రాజన్న, శార్వాణి, కానిస్టేబుల్ సురేందర్, రామ్మూర్తి, నాగరాజు, దిలీప్ పాల్గొన్నారు.

హలాలు పట్టి.. పాలం దున్ని..

వ్యవసాయంలో యాంత్రీకరణ వచ్చిన తర్వాత ఎక్కడ చూసినా యంత్రాలతోనే సాగు పనులు చేస్తున్నారు. దీంతో దుక్కిటెద్దులతో చేసే వ్యవసాయం అరుదుగా కనిపిస్తున్నది. ఇలాంటి దృశ్యం మండలంలోని రాగంపేట శివారులో బుధవారం రైతులు నాలుగు నాగళ్లతో సాలెనుక సాలు దున్నుతుండగా.. మహిళలు మినుము విత్తనాలు చల్లుతుండడం కనిపించింది.

- ఖానాపురం, ఆగస్టు 28

రాగంపేట శివారులో నాగళ్లతో సాలు దున్నుతున్న రైతులు

VAAGDEVI ENGINEERING COLLEGE
Autonomous, Accredited by NAAC with"A+" Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal - 506005, Telangana State.
EAPCET Code: VGWL

EAPCET- 2024 SPOT ADMISSIONS

A few seats are available in **ECE** branch. Interested eligible candidates who have not taken admission in any other institution can apply in person on or before **02-09-2024 by 02:00pm.** Students are advised to attend Spot Admissions with all Original Certificates and tuition fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET-2024.

Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.

Date: 28-08-2024 Sd/-Principal

Contact No. 8886536969 | www.vecw.edu.in

SUMATHI REDDY INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA

SPOT ADMISSIONS : TGEAPCET- 2024-25

Few seats are available in **I-B.Tech CSE, CSE(AI&ML), CSE(DS), CSE(Cyber Security) and ECE** branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on **31.08.2024 at 10:00a.m.** Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee.

Admissions will be made as per the guidelines issued by the Convenor, TGEAPCET-2024.

Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.

Date:29.08.2024 Sd/- Secretary & Correspondent

KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
WARANGAL-506015
(An Autonomous Institute under Kakatiya University, Warangal)
Estd. 1980 KITSW
NIRF 2024 Rank Band: 201-300; NAAC-'A' Graded Institute; ISO 9001:2015
Ph No. 7382564888, 9392055211 website: www.kitsw.ac.in

SPOT ADMISSIONS – FIRST YEAR B.TECH.
Date: 30.08.2024 (Friday); Time: 11.00 a.m.
Few seats are available in ECI, EEE, ME & CE
For more details, please visit college website: www.kitsw.ac.in

Candidates may attend for spot admission with all original certificates (TGEAPCET-2024 Hall Ticket/Rank Card, SSC Memo, Intermediate Marks Memo, Study Certificates, Caste Certificate, Transfer Certificate etc.) along with the Tuition fee/Other fee of **Rs. 1,35,500/- at 11.00 a.m. on 30.08.2024** at the office of the Institute. A processing fee of Rs. 1300/- or Rs. 2100/- will be collected from TGEAPCET-2024 Qualified or Not Qualified candidates respectively.

Spot admissions will be made as per the guidelines prescribed by the Convener, TGEAPCET-2024 (Admissions).

CONTACT FOR SPOT ADMISSIONS: 9866111404

Date: 28.08.2024 Sd/- CHAIRMAN

నర్సంపేటలో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభం

నర్సంపేట, ఆగస్టు 28: బ్యాంక్ ఆఫ్ ఇండియా 71 బ్రాంచ్‌ను బుధవారం జోనల్ మేనేజర్ శివభద్ర ప్రసాద్ నర్సంపేటలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1969లో తెలంగాణలో మొట్టమొదటి శాఖను ప్రారంభించినట్లు చెప్పారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అందించే సబ్సిడీలు, రుణాలు అందిస్తామని తెలిపారు. వరంగల్‌లోనూ జోనల్ ఆఫీసు ఏర్పాటు చేస్తామన్నారు. బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర్, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, బానోత్ శ్రీనివాస్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఎల్గూర్‌రంగంపేటకు బస్సు పునఃప్రారంభం

సంగెం, ఆగస్టు 28: ఎల్గూర్‌రంగంపేటకు ఆర్టీసీ బస్సును అధికారులు బుధవారం పునఃప్రారంభించారు. వరంగల్ స్టేషన్ నుంచి రోజుకు రెండు ట్రిప్పులు నడుస్తుందని నాయకులు తెలిపారు. పదిరోజుల తర్వాత నాలుగు ట్రిప్పులు నడుస్తుందని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇందుకు సహకరించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనగాం రమేశ్, మాజీ సర్పంచ్ పోతుల ప్రభాకర్ పాల్గొన్నారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న జీఈసీవో ఫ్లోరెన్స్

కేజీబీవీలను తనిఖీ చేసిన జీఈసీవో

నర్సంపేటరూరల్/దుగ్గొండి, ఆగస్టు 28: నల్లబెల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని, దుగ్గొండి మండలం మల్లంపల్లిలోని కేజీబీవీని బుధవారం జీఈసీవో ఫ్లోరెన్స్ తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు రిజిస్టర్లు, సరుకుల స్టాక్‌ను పరిశీలించారు. కిచెన్, వాష్, స్టోర్ రూంలను తనిఖీ చేశారు. భోజన నాణ్యతను పరిశీలించారు. టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు సూచనలు చేశారు. గురుకులంలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. మల్లంపల్లిలో విద్యార్థుల కోసం ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశారు. మల్లంపల్లిలో ఆయన వెంట ఎంఈవో చదువుల సత్యనారాయణ, గురుకుల స్పెషలాఫీసర్ సునీత, దుగ్గొండిలో ఎంఈవో సత్యనారాయణ, స్పెషలాఫీసర్ మంజుల, ఉపాధ్యాయులు సుభాసిని, అనూష, పుష్పలీల, సరస్వతి పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఖానాపురం, ఆగస్టు 28: మండలంలోని రాగంపేట, కొత్తూరులో రుణమాఫీ కాని రైతుల నుంచి బుధవారం వ్యవసాయాధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఏపీజీవీబీ ఖానాపురం బ్రాంచ్‌లో పంట రుణం తీసుకొని మాఫీ కాని ఆరుగురి నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కొత్తూరులో దరఖాస్తులు రాలేదన్నారు. వీటిని ఆన్‌లైన్ చేసినట్లు చెప్పారు. ఏఈవోలు నాగమణి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
jobs Apply Now!
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED HOSPITAL STAFF
★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

PLOTS FOR SALE